RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 68 | పేజీలు : 4 | బుధవారం 9 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



బంగ్లాదేశ్‌లో హిందువులపై మళ్లీ అఘాయిత్యాలు..

ఇద్దరి దారుణ హత్య

బంగ్లాదేశ్‌లో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు హిందువులు హత్య

నౌగావ్‌లో స్వర్ణకారుడు అలీఫ్ చంద్ర దత్తాపై దుండగుల దాడి

దత్తా వద్ద నుంచి బంగారం, నగదు దోపిడీ

పోలవరాన్ని గోదాట్లో కలిపారు..

మెగా డీఎస్సీకి అడ్డుపడ్డారు



గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర విభజన కన్నా ఎక్కువ నష్టం జరిగిందన్న చంద్రబాబు

రాజకీయ కక్షతో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని ఆగ్రహం

హింసను ప్రేరేపిస్తూ గొడ్డలి పార్టీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపణ

మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు వందల కేసులు వేశారని మండిపాటు

ప్రజల మద్దతుతోనే పోలవరం, అమరావతి నిర్మాణం సాధ్యమవుతోందని ఉద్ఘాటన

హైదరాబాద్

కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తుంటే, 'గొడ్డలి పార్టీ' కుట్రలు పన్నుతోందని, జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' సభలో పాల్గొన్న ఆయన.. రాష్ట్ర విభజన నష్టాలు, గత ప్రభుత్వ తీరు, కూటమి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై కూలంకషంగా ప్రసంగించారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్ర విభజన కంటే ఎక్కువ నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "రాజకీయ కక్షతో పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదాట్లో కలిపేశారు. కాంట్రాక్టర్‌ను మార్చకుండా ఉంటే 2021కే ప్రాజెక్టు పూర్తయ్యేది. ఇప్పుడు కరవు పరిస్థితుల్లో ఆ ప్రాజెక్టు రాష్ట్రాన్ని ఆదుకునేది. గత పాలనలో బయటకు రావాలంటే, - మిగతా 3లో



తన మేనల్లుడు చిన్న శ్రీను టీడీపీలో చేరడంపై బొత్స స్పందన

- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన చిన్న శ్రీను
- రాజకీయాల్లో మనిషి అనేవాడికి స్వార్థం ఉంటుందన్న బొత్స
- రాజకీయాల్లో పార్టీలు మాత్రమే శాశ్వతమని వ్యాఖ్య

అమరావతి

వైసీపీ కీలక నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) వైసీపీకి రాజీనామా చేసి... ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బొత్స సత్యనారాయణ స్పందించారు. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ... "రాజకీయాల్లో మనిషి అనేవాడికి స్వార్థం ఉంటుంది. మనుషులు వస్తుంటారు, - మిగతా 3లో

మళ్లీ అదే సెంటిమెంట్‌తో...

జగన్ పాదయాత్ర 2.0కు ముహూర్తం ఖరారు

మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమైన వైఎస్ జగన్

2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో యాత్ర ప్రారంభం

బాపట్ల జిల్లా పర్చూరు కార్యకర్తల సమావేశంలో ప్రకటన

2029 ఎన్నికలే లక్ష్యంగా రెండో విడత యాత్రకు వ్యూహరచన

'ప్రజా సంకల్ప యాత్ర' సెంటిమెంట్‌నే మళ్లీ ఫాలో అవుతున్న జగన్



అమరావతి

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టత ఇచ్చారు. నేడు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించిన విషయం తెలిసిందే. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. - మిగతా 3లో


9 లక్షల పొండ్ల చెత్త తొలగింపు..

- అరుదైన పక్షుల కోసం కాలిఫోర్నియాలో 40 ఎకరాల పార్కు పునరుద్ధరణ
- కాలిఫోర్నియాలో 40 ఎకరాల పార్కు శుభ్రం
- అరుదైన పర్పుల్ మార్టిన్ పక్షుల కోసం పాత ఫోన్ స్తంభాల పరిరక్షణ
- పక్షుల కోసం ప్రత్యేకంగా చెక్క గూళ్లను నిర్మించిన అధికారులు
- పర్యావరణ సమతుల్యతను కాపాడటమే తమ లక్ష్యమని వెల్లడి



తెలంగాణ ఉద్యోగులకు

శుభవార్త..



- పీఆర్‌సీపై ప్రభుత్వం కీలక అడుగు
- పీఆర్‌సీ ప్రక్రియను వేగవంతం చేసే దిశగా కీలక అడుగు
- నివేదిక త్వరగా ఇవ్వాలని పీఆర్‌సీ ఛైర్మన్‌కు సీఎస్ లేఖ
- రెండో పీఆర్‌సీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో నిర్ణయం
- బకాయి డీఏల విడుదలపై ఉద్యోగుల నుంచి డిమాండ్లు
- ఫిట్‌మెంట్ ప్రకటించాలని ఉద్యోగ సంఘాల ఒత్తిడి



కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటున్నారు

- కేసీఆర్‌కు హాని జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకోలేదన్న మహేశ్ గౌడ్
- కేసీఆర్ గతంలో గాయపడినప్పుడు సీఎం రేవంత్ వెంటనే స్పందించారని వెల్లడి
- కేసీఆర్‌కు రాష్ట్రంలో అత్యధిక భద్రత ఉందని వివరణ
- సిరిసిల్లలో సీఎం రేవంత్‌కు పిండ ప్రదానంపై మహేశ్ గౌడ్ ప్రశ్నలు
- హరీశ్‌రావు క్షుద్ర పూజలు చేస్తున్నారని కవిత మాట్లాడిన వీడియోలు ఉన్నాయని వ్యాఖ్య

ప్రజాసమస్యలపై చర్చకు

ప్రభుత్వం సిద్ధం

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్ర.. కేసీఆర్‌పై అసెంబ్లీలో రేవంత్ ఆరోపణలు

స్పీకర్‌ను దూషించడంపై రేవంత్ ఆగ్రహం

బీఆర్ఎస్ సభ్యులను ఉసిగొలిపారని విమర్శ

స్పీకర్‌కు కేసీఆర్ క్షమాపణ చెప్పలేదని వ్యాఖ్య



హైదరాబాద్

అసెంబ్లీ స్పీకర్‌ను దూషించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌పై మాటల దాడికి పాల్పడటం పార్లమెంట్, ముంబయి, పుల్వామా దాడులతో సమానమని వ్యాఖ్యానించారు. ప్రజాసమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కుట్రకు తెరతీశారని ఆరోపించారు. శాసనసభలో బుధవారం మాట్లాడిన సీఎం.. స్పీకర్ స్థానాన్ని, ఆయన తల్లిని అవమానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనను సభ్యులంతా ముక్తకంఠంతో ఖండించారని తెలిపారు. ఇలాంటి ఘటన తర్వాత కేసీఆర్ స్వయంగా స్పీకర్‌తో మాట్లాడి క్షమాపణలు చెబుతారని ప్రజాస్వామ్యవాదులు భావించారని అన్నారు. కానీ కేసీఆర్ అలా చేయలేదని విమర్శించారు. ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. - మిగతా 3లో

సీమ వార్త సాయంకాలం

బుధవారం 9 సెప్టెంబర్ 2026

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పల్లె పల్లెలో వాల్మీకి విగ్రహంతో...
రిజర్వేషన్ పోరాటానికి నాంది.

....వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ లో...వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ.



గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.

పల్లె పల్లెలో మహర్షి వాల్మీకి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని బోయ వాల్మీకిలను ఎస్టీ రిజర్వేషన్ సాధించుకోవడమే లక్ష్యంగా నాంది పలికామని వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. జిల్లా లోని చెన్నై కొత్తపల్లి మండలం గంగినేపల్లి గ్రామస్తులు యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చీమల జయ ఆహ్వానం మేరకు వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని వాల్మీకులు సామాజికంగా విద్యా ఆర్థిక రాజకీయ అన్ని రంగాల్లో రాణించాలని వాల్మీకులు ఐక్యతగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విగ్రహ దాత ప్రొఫెసర్ రాజేష్, అమరావతి హాస్పిటల్ ఎండి అంకె ముత్యాలు, వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు మునేరు నరసింహులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



సర్కారు స్కీమ్స్... గిరిజనులు సవ్యంగా అందాలి..!!

.....గిరిజనులకు కేటాయించిన సంక్షేమ పథకాలు వారికే చెందాలి

....ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

....గిరిజనులపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

....ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికలు నిర్మించాలి

....అర్హులైన గిరిజనులకు పక్కా ఇల్లు, భూమి కేటాయించాలి

....రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి

పామిడి, సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఈ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందేటట్లు చూడాలని రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి అనంతపురం జిల్లా, పామిడి మండలం, పాల్యం తండాలో గిరిజన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి మాట్లాడుతూ.... అనంతపురం జిల్లాలో ఎక్కువగా గిరిజన తండాలు ఉన్నాయని గిరిజన ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన లేక వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి గిరిజనులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు వారికే అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. చెయ్యని నేరానికి కొంతమంది పోలీస్ అధికారులు గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బంది పెట్టడం జరుగుతోందని ఇలాంటి కేసులు తమ దృష్టికి వచ్చినట్లయితే పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఏమీ తెలియని గిరిజన అమాయకులపై అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమన్నారు. విద్యా ఉద్యోగాలలో గిరిజనులకు కేటాయించిన కోటాలో ఎటువంటి అన్యాయం - మిగతా3లో





క్రీడల్లో గెలుపే కాదు... ఉన్నత శిఖరాలే లక్ష్యం..!!

...అమరావతి లో... జిల్లా హాకీ క్రీడాకారుల సత్తా.

....అండర్-17 బాలికల జట్టుకు ఛాంపియన్‌షిప్.. అండర్-23 బాలుర జట్టుకు రన్నరప్ స్థానం

....విజేతలను అభినందించి శాలువాలతో సత్కరించిన...మంత్రి సత్యకుమార్ యాదవ్

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం.. ప్రతిభను వెలికితీస్తాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, సెప్టెంబర్ 09 సీమ వార్త సాయంత్రం.





తిరుపతిలో ఆగస్టు 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్--2026 టైటిల్ పోటీల్లో సత్యసాయి జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని రాష్ట్రస్థాయిలో చాటారు. ఈ పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో సత్యసాయి జిల్లా బాలికల హాకీ జట్టు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. అదే విధంగా అండర్-23 బాలుర విభాగంలో సత్యసాయి జిల్లా బాలుర హాకీ జట్టు హోరాహోరీగా పోరాడి ద్వితీయ స్థానాన్ని సాధించి రన్నరప్‌గా నిలిచింది. జిల్లా స్థాయిలో శిక్షణ పొంది రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజయాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ అభినందించారు. విజేతలైన బాలికల జట్టు, రన్నరప్‌గా నిలిచిన బాలుర జట్టు సభ్యులను మంత్రి శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... క్రీడల్లో విజయం సాధించడం ద్వారా క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల మరింత పెరుగుతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువ క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ, అవసరమైన ప్రోత్సాహం అందిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందన్నారు. అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్--2026లో సత్యసాయి జిల్లా బాలికల జట్టు ఛాంపియన్‌గా, బాలుర జట్టు రన్నరప్‌గా నిలవడం జిల్లాకు మరి ముఖ్యంగా ధర్మవరానికి గర్వకారణమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని సత్యసాయి జిల్లా పేరును, ధర్మవరం పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టాలని క్రీడాకారులకు ఆయన ఆకాంక్షించారు. విజయాలు సాధించిన క్రీడాకారులతో పాటు వారికి శిక్షణ అందించిన కోచ్‌లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, క్రీడా సిబ్బంది, తల్లిదండ్రులను కూడా మంత్రి అభినందించారు. క్రీడాకారులకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు.

ఆలయ చోరీల ముఠా అరెస్ట్..

బైక్‌లు,స్కూటీలతో సహా రూ.20.35 లక్షల సొత్తు స్వాధీనం

7 ఆలయ చోరీ కేసులు ఛేదన..ముగ్గురు అరెస్ట్..

6.750 కిలోల వెండి,40 కిలోల ఇత్తడి వస్తువులు రికవరీ



ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 09 సీమవార్త సాయంకాలం :

సత్య సాయి జిల్లా ధర్మవరం సబ్‌డివిజన్ పరిధిలో వరుస ఆలయ చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు ఛేదించారు.ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి రూ.20,35,300 విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.6 కిలోల 750 గ్రాముల వెండి,సుమారు 40 కిలోల ఇత్తడి వస్తువులు,డోలు,యాంప్లిఫైయర్లు తదితరాలను రికవరీ చేశారు.అలాగే చోరీలకు ఉపయోగించిన పల్సర్ మోటార్ సైకిల్,టీవీఎస్ జూపిటర్ స్కూటీ,టీవీఎస్ ఎక్స్‌ఎల్-100 మోపెడ్ వాహనాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ధర్మవరం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్,ఐపీఎస్,ధర్మవరం డీఎస్పీ బి.వి.జగన్నాథ రాజుతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. ఆలయాల్లో వరుస చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.ధర్మవరం డీఎస్పీ పర్యవేక్షణలో ధర్మవరం రూరల్ సీఐ ఎన్.ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు జె.రాజశేఖర్, సత్యనారాయణ,అర్షద్ మరియు సిబ్బంది దర్యాప్తు చేపట్టారు.విశ్వసనీయ సమాచారం మేరకు సెప్టెంబర్ 9న ఉదయం 6 గంటలకు ధర్మవరం మండలం కునుతూరు గ్రామ శివారులోని కామిరెడ్డిపల్లి క్రాస్ రోడ్,ఎస్ఎల్వీ రైస్ మిల్ సమీపంలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్టయిన వారిలో పోతుకుంటకు చెందిన సిల్లా నాగరాజు(50),బుక్కపట్నానికి చెందిన చింతకాయల నవీన్ కుమార్(25),పోతుకుంటకు చెందిన సిల్లా శివ(18) ఉన్నారు.దర్యాప్తులో నిందితులు ధర్మవరం రూరల్,బత్తలపల్లి,కనగానపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం
బుధవారం
9 సెప్టెంబర్ 2026

మందలపల్లి హైస్కూల్లో.... లైవ్ వెబ్ కాస్ట్ ప్రోగ్రాం.

కౌమార దశలో పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన.
సీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరంట్ల సెప్టెంబర్ 9: సీమ వార్త సాయంత్రం.
మండలంలోని మందలపల్లి హైస్కూల్‌లో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో 9వ రాష్ట్రీయ పోషణ్ మాహ్--2026 ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ రాష్ట్రీయ పోషణ్ మాహ్--2026 ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో మందలపల్లి హైస్కూల్‌లో లైవ్ వెబ్‌కాస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారణాసిలోని రుద్రాక్ష్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన జాతీయ స్థాయి పోషణ్ మాహ్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైస్కూల్ విద్యార్థులు, మందలపల్లి గ్రామ మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు కలిసి లైవ్‌లో వీక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు కౌమార దశలో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ వయస్సులో శారీరకంగా, మానసికంగా



వేగంగా ఎదుగుదల జరుగుతుందని, అందువల్ల ప్రోటీన్లు, ఐరన్, కాల్షియం, విటమిన్లు, ఖనిజ లవణాలు వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ ఆకుకూరలు, పప్పులు, శనగలు, పెసలు, చిరుధాన్యాలు, పాలు--పాల పదార్థాలు, గుడ్డు లేదా అందుబాటులో ఉన్న ప్రోటీన్ ఆహారాలు, తాజా పండ్లు మరియు కూరగాయలు తీసుకోవాలని, అల్పాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని వివరించారు. అధికంగా జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్స్, శీతల పానీయాలు తీసుకోవడం తగ్గించాలని సూచించారు. ముఖ్యంగా కౌమార బాలికల్లో రక్తహీనత (అనీమియా) నివారణకు ఐరన్‌తో కూడిన ఆహారం తీసుకోవడం, ఐరన్--ఫోలిక్ యాసిడ్ మాత్రలను వైద్య సిబ్బంది సూచన మేరకు తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అదే విధంగా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు సమతుల్య ఆహారం, తల్లి--శిశు సంరక్షణ, తొలి 1,000 రోజుల పోషణ ప్రాముఖ్యత, పిల్లల ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వంటి అంశాలను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పూరక పోషకాహారం హాట్ కుక్డ్ మీల్స్ తదితర సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.“పోషణ్ సే సుపోషిత్ భారత్” అనే సంకల్పంతో నిర్వహిస్తున్న పోషణ్ మాహ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, పోషకాహార లోపం లేని ఆరోగ్యవంతమైన సమాజం, సుపోషిత్ భారత్ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు ప్రభావతి , దుర్గాదేవి హైస్కూల్ విద్యార్థులు, ఖాజాపురం గ్రామ మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు సౌమ్య , చంద్రకళ ,పద్మలత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుతోనే జగన్ ఓటమి ఖరారైంది

వైసీపీ హయాంలో రాక్షస పాలన..53 రోజులు చంద్రబాబును నిర్బంధించారు: టీడీపీ నేతలు

ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 09 సీమవార్త సాయంకాలం :
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత,టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజుల పాటు నిర్బంధించారని ధర్మవరం పట్టణ టీడీపీ నాయకులు ఆరోపించారు.చంద్రబాబు అరెస్టు జరిగి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా గాంధీనగర్‌లోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 9న నంద్యాలలో ఎన్నికల ప్రచారంలో ఉన్న చంద్రబాబు నాయుడిని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అప్పటి ప్రభుత్వం సీఐడీ అధికారులతో అరెస్ట్ చేయించిందన్నారు.అర్ధరాత్రి సమయంలో భారీగా పోలీసులను మోహరించి చంద్రబాబును అరెస్ట్ చేసి జైలుకు తరలించారని,53 రోజుల పాటు నిర్బంధించారని పేర్కొన్నారు.ఆ సమయంలో రాష్ట్రం అగ్నిగుండంలా మారిందని, దేశవ్యాప్తంగా,ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు చంద్రబాబుకు అండగా నిలిచారని తెలిపారు.
చంద్రబాబు అరెస్టుతోనే అప్పటి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగి జగన్ ఓటమి ఖరారైందని టీడీపీ నాయకులు అన్నారు.చంద్రబాబుపై కక్షపూరిత ధోరణితోనే కేసులు పెట్టారని ఆరోపించారు.జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం



ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.అలాంటి ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టే శక్తి టీడీపీకి ఉందన్నారు. భవిష్యత్తులో చంద్రబాబు నాయకత్వంలో,యువ నాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో,పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో టీడీపీని మరింత బలోపేతం చేస్తామని నాయకులు తెలిపారు.జగన్మోహన్ రెడ్డి తన నియోజకవర్గంలో కూడా భవిష్యత్తులో గెలవడం కష్టమని వ్యాఖ్యానించారు. చంద్రబాబును 53 రోజుల పాటు నిర్బంధించిన ఘటనకు నిరసనగా టీడీపీ కార్యాలయంలో 53 దీపాలతో నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

సర్కారు స్కీమ్స్... గిరిజనులు సవ్యంగా అందాలి..!!

-మొదటిపేజీ తరువాయి
జరగరాదన్నారు. జిల్లాలో చాలామంది ఎస్సీ ఎస్టీలకు ఇప్పటివరకు కూడా స్మశాన వాటికలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను రెవెన్యూ అధికారులు సీరియస్గా తీసుకొని వెంటనే ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలన్నారు. జిల్లాలో చాలామంది గిరిజనులకు పక్కా ఇల్లు లేక పూరి గుడిసెలలో నివాసం ఉంటున్నారని ఇలాంటి వారందరికీ వెంటనే పక్కా ఇల్లు మంజూరు చేయించాలన్నారు. మరియు అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ కార్యక్రమంలో భూములు ఇవ్వాలన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో వెంటనే ఏకలవ్య మోడల్ స్కూల్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకొని గిరిజనుల విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు విడుదల చేస్తున్నప్పటికీ అవి నిజమైన గిరిజనులకు అందడం లేదని ఈసారి వదిలే బ్యాక్లాగ్ పోస్టులలో గిరిజనులకు 100% న్యాయం జరిగేటట్లు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని చాలా గిరిజన తండాలలో అంగన్వాడీ స్కూల్స్ లేవని ఈ సమస్యను ఉన్నతాధికారులు గుర్తించి గిరిజన తండాలలో అంగన్వాడి స్కూల్స్ నిర్మించి అక్కడ మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గిరిజన తండాలలో 24 గంటలు నిరంతరాయంగా కరెంటు ఉండేటట్లు చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రాబోయే రోజులలో గిరిజనులకు ఎటువంటి అన్యాయం జరిగిన సహించేది లేదని ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ తో పాటు ఎస్టి కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప, కె మల్లేశ్వరరావు లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి ఈ సమస్యలన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, ఎస్టీ నాయకులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ చోరీల ముఠా అరెస్ట్..

-మొదటిపేజీ తరువాయి
మొత్తం 7 ఆలయ చోరీ కేసులకు పాల్పడినట్లు వెల్లడైంది. కనగానపల్లి పరిధిలో రెండు,ధర్మవరం రూరల్ పరిధిలో మూడు,బత్తలపల్లి పరిధిలో రెండు కేసులను పోలీసులు ఛేదించారు.చోరీలకు ఉపయోగించిన కట్టర్‌తో పాటు పల్సర్ బైక్,టీవీఎస్ జూపిటర్ స్కూటీ,టీవీఎస్ ఎక్స్ఎల్-100 వాహనాలు స్వాధీనం చేసుకోవడం కేసులో కీలకంగా మారింది.నిందితులు రాత్రి సమయంలో ఎవరూ లేని ఆలయాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఆలయాల్లోని విలువైన బంగారు,వెండి ఆభరణాలను సురక్షితంగా భద్రపరచాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆలయ నిర్వాహకులు,ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఏడు ఆలయ చోరీ కేసులను ఛేదించి రూ.20.35 లక్షల విలువైన చోరీ సొత్తును రికవరీ చేసిన పోలీసు అధికారులు,ప్రత్యేక బృందాల సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

యోగ దిన చర్యలో ఒక భాగం కావాలి..!!

.....ధర్మవరంలో నూతన యోగ సాధన మందిరమును ప్రారంభించిన మంత్రి.
....ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, వెల్‌నెస్ విధానంతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం.
....యోగా ఒకరోజు కార్యక్రమం కాదు.. ఆరోగ్యకరమైన జీవన విధానం.
.....ఆయుష్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట.
.... రెండేళ్లలో రూ.435 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు.
....ఆయుష్‌కు ప్రాధాన్యత.. 150 కొత్త డిస్పెన్సరీల ఏర్పాటు -- మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం, సెప్టెంబర్ 09 సీమ వార్త సాయంత్రం. ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ టెర్రస్‌పై ధర్మవరం యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన మందిరాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, యోగా గురూజీ భీష్మయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దాదాపు మూడున్నర దశాబ్దాలుగా యోగా సాధన చేస్తూ, అనేకమంది యోగా సాధకులను తయారు చేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్న గురూజీ భీష్మయ్య ని అభినందించారు. ఈ యోగా మందిరంలోకి అడుగుపెట్టగానే ఎంతో ప్రశాంతమైన అనుభూతి కలిగిందని, జ్ఞానం, కరుణ, అహింసకు ప్రతీకలైన గౌతమ బుద్ధుడు, స్వామి వివేకానందుల చిత్రాలు స్ఫూర్తినిచ్చాయని అన్నారు. ఇంత అద్భుతమైన మందిరాన్ని ఏర్పాటు చేసిన గాజుల సోమశేఖర్ రెడ్డి గారికి, వారి మిత్రబృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భారతీయ సంస్కృతిలో యోగా, ప్రాణాయామం, ఆయుర్వేదం వంటి విధానాలకు వేల సంవత్సరాల ఘనమైన వారసత్వం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి కృషితో యోగా ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందిందని, జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించడంలో భారత్ కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు యోగాను అవలంబిస్తున్నాయని, యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు



మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసం కూడా సాధ్యమవుతుందని తెలిపారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేయవచ్చన్నారు. యోగా కేవలం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజుకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరి నిత్య జీవన విధానంలో భాగం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో యోగాను ఇంటింటికీ తీసుకెళ్లే దిశగా చర్యలు చేపడుతున్నామని, గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో యోగా సాధనను విస్తరించేందుకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులను కూడా భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ధర్మవరం పట్టణంలో ఇప్పటికే సుమారు 13 యోగా కేంద్రాలు పనిచేస్తున్నాయని, యోగా సాధకులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆయుష్ వైద్య విధానాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని మంత్రి తెలిపారు. 2014 నుంచి 2024 వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఆయుష్ రంగానికి సుమారు రూ.109 కోట్లు ఖర్చు కాగా, 2024 తర్వాత కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో రెండు సంవత్సరాల్లో సుమారు రూ.435 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. అనేక ఆయుష్ డిస్పెన్సరీలను ఆధునీకరించడంతో పాటు 150 కొత్త డిస్పెన్సరీలను ప్రారంభించామని, ధర్మవరం ప్రాంతానికి ఆయుర్వేద మెడికల్ కాలేజీ మంజూరైందని, ప్రస్తుతం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గుంటూరు సమీపంలో రూ.100 కోట్లతో సెంట్రల్ రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ యోగా అండ్ నేచురోపతి ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, త్వరలో నిర్మాణ ప్రక్రియ ప్రారంభం కానుందని వెల్లడించారు.

పౌష్టికాహారం కోసం పోషణ మాసానికి నాంది.

గోరంట్ల ప్రభుత్వ బాలికల హైస్కూల్లో... లైవ్ ప్రోగ్రాం.
సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.
పౌష్టిక ఆహార ప్రాముఖ్యతపై విద్యార్థులు అవగాహన పెంచేందుకు రాష్ట్రీయ పోశం మమ్మ? ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ ఆవరణలో వారణాసి నుంచి



జాతీయ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసారాలను విద్యార్థులు తిలకించేలా ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా అంగన్వాడి కేంద్రాల్లో తాజా వేడి భోజనం, ప్రోటీన్లతో కూడిన ఆహారం, సమాజ భాగస్వామ్యంలో జవాబుదారీతనం, బాల్య వికాసానికి ప్రారంభ ప్రేరణ, మాతృ వందన యోజన వంటి కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

కర్ణాటక గడ్డలో... బాలయ్య సతీమణితో... నిమ్మల విద్యాధరణి.

బెంగళూరులో బాలకృష్ణ భార్య వసుంధరతో భేటీ అయిన నిమ్మల విద్యాధరణి.

గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.
కర్ణాటక రాజధాని బెంగళూరు సిటీలో హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలకృష్ణ భార్య వసుంధర ను గోరంట్ల మాజీ ఎంపీపీ, దేవాంగ సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నిమ్మల విద్యాధరణి భేటీ అయ్యారు.ఈ సందర్భంగా నిమ్మల



విద్యాధరణి మర్యాద పూర్వకంగా కలిసి వసుంధర కు పూల బొకేతోపాటు చిరు కానుకను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ నేపథ్యంలో ఇద్దరు మధ్య పలు విషయాలు చర్చించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఋషభ దేవుడు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలకు అన్నదానం



సోమందేపల్లి సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంకాలం
మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షల కొరకు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. వైద్యాధికారి ఓంకార్ బీపీ షుగర్ థైరాయిడ్ వంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి పలు సూచనలు అందజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో చేసిన గర్భిణీ స్త్రీలకు గత 7 సంవత్సరాల 9 నెలలుగా నిరంతరంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యశాలకు విచ్చేసిన గర్భిణీలకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు భోజనం వడ్డించారు. గర్భిణీలకు పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నారు.కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా ఎంతోమంది గర్భిణీలకు భోజనం అందిస్తూ ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మానవతా సేవలను కొనసాగిస్తోంది.పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన గర్భిణీలకు అండగా నిలుస్తూ వారికి అవసరమైన సమయంలో ఆహారం అందించడంఅభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో... రాజకీయ, సినీ నటులతో రాయల్ మురళి.

అనంతపురం సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.
తిరుమలలో కళా నట ప్రపూర్ణ కీర్తిశేషులు రావు గోపాల్ రావు గ కుమారుడు సినీ ఆర్టిస్ట్ లావు రమేష్ కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తో కలిసి స్వామివారిని దర్శించుకున్న తెలుగుదేశం



పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి రాష్ట్రవకలిగా చైర్మెన్ లక్ష్మీనారాయణమాజీ సర్పంచ్ శ్రీనివాసులు మాజీ మండల కన్వీనర్లు బాల రంగయ్య తదితరులు స్వాగతం దర్శించుకున్నారు

గృహప్రవేశ వేడుకల్లో... సుదర్శన్ శర్మ



గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.
మండలంలోని కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన వడ్డే గంగాధర్ పట్టణం లోని 4 వ వార్డ్ ప్రాంతం లో నూతనంగా నిర్మించిన గృహ ప్రారంభోత్సవ వేడుకలకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు శివరాం ఫౌండేషన్ చైర్మన్ కొండాపురం సుదర్శన్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డే గంగాధర్ ను అభినందిస్తూ చిరు కానుకను అందజేసి పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్ని కలపై అవగాహన కార్యక్రమంలో

జిల్లా జనసేన నేతలు

లేపాక్షి సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంకాలం :
రాష్ట్రం లోని మున్సిపల్, స్థానిక ఎన్నికలు నిర్వహిం చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవు తుండగా
మంగళగిరిలో జనసే న పార్టీ ఆధ్వర్యంలో జనసేన స్థానిక సంస్థల ఎన్నికల అవగాహన కార్య క్రమంలో నిర్వ హించగా శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురం పార్ల మెంటరీ కోఆర్డినేటర్ చిలకంమధుసూదన్ రెడ్డి,పార్లమెంటరీ కో కోఆర్డినేటర్ ఆకుల ఉమేష్, సపోర్టింగ్ టీమ్ మెంబర్ కొల్లకుంట శేఖర్, జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల అవగాహన కార్య క్రమం గుంటూరు జిల్లా తాడేపల్లి లోని అన్నపూర్ణ కన్వె న్షన్‌లో మొదలైంది. ఈ కార్యక్రమానికి



రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజ కవర్గాలకు చెందిన స్థానిక సంస్థల ఎన్ని కల కోఆర్డినేటర్లు, కోఆర్డినేషన్ టీమ్ సభ్యులు, సపోర్ట్ టీమ్ సభ్యులు హాజరయ్యారు.
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధి విధా నాలపై ఈ సమావే శంలోచర్చించనున్నారు. అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో అనుస రించాల్సిన వ్యూహాలు, పార్టీ శ్రేణుల సమన్వ యం, ఎన్నికల నిర్వ హణకు సంబంధించి న కార్యాచరణపై కూడా చర్చించారు.
స్థానిక సంస్థల ఎన్నికలకి పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయిలో మరింత సన్నద్ధం చేయడంపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

నల్లమాడ కస్తూరి బా స్కూల్లో వ్యాధులపై అవగాహన సదస్సు

నల్లమాడ సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, జన జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నల్లమాడ కస్తూరి బా హాస్టల్ నందు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, టీబీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,మందులు, యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇ కార్యక్రమం లో నల్లమాడ కస్తూరి బా హాస్టల్ ప్రిన్సిపాల్ లక్ష్మి ఉపాధ్యాయులు అనిత, శోభ,స్వర్ణ అలాగే నల్లమాడ క?సిలర్



అక్బర్ బాషా,జన జాగృతి కదిరి – ప్రాజెక్ట్ మేనేజర్ ఇ.శ్రీనివాసలు, శ్రీవాణి, శాంతమ్మ, సుజాత పాల్గొన్నారు.

గాంధీ సర్కిల్ లో జర్నలిస్టుల నిరసన

అక్రమ కేసులకు వ్యతిరేకంగా సీఐ కి వినతి

తాడిపత్రి, సెప్టెంబర్ 09 సాయంత్రం : నంద్యాల జిల్లాలో జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ తాడిపత్రి పట్టణంలో జర్నలిస్టులు శాంతియుత నిరసన చేపట్టారు. తాడిపత్రి పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద జర్నలిస్టులు గుమిగూడి ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. “నిజం చెప్పడం నేరం కాదు.. ప్రశ్నించడం ప్రజాస్వామ్యం”, “జర్నలిజం ఈజ్ నాట్ ఏ క్రైమ్”, “స్వేచ్ మీడియా – బలమైన సమాజం”, “జర్నలిస్టులపై వేధింపులు ఆపాలి – మీడియా స్వేచ్ఛను కాపాడాలి” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను, అవినీతిని వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల గొంతు నొక్కేందుకు అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. మీడియా స్వేచ్ఛను అణచివేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు డిమాండ్స్ ఈవిందంగా





ఉన్నాయి జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. అక్రమ అరెస్టులకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. జర్నలిస్టులకు రక్షణ కల్పించి మీడియా స్వేచ్ఛను కాపాడాలి.
అనంతరం గాంధీ సర్కిల్ నుంచి తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు జర్నలిస్టులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాడిపత్రి టౌన్ సీఐ ఆరోహణరావు ని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన సీఐ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు జర్నలిస్టులు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమానికి సీపీఐ నాయకులు, ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాలు, ప్లైవుడ్ అసోసియేషన్ నాయకులు సంఘీభావం తెలిపి నిరసనలో పాల్గొన్నారు. జర్నలిస్టుల హక్కులు, మీడియా స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని వారు స్పష్టం చేశారు.
జర్నలిస్టులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని జర్నలిస్టు సంఘం నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

...అనారోగ్యంతో మృతి చెందిన జన సైనికుని కుటుంబాన్ని పరామర్శించిన జన సైనికులు.

33 వేలు ఆర్థిక సహాయం అందజేసిన గోరంట్ల జనసేన నాయకులు

గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.
గోరంట్ల మండలంలోని గొనివారిపల్లి పంచాయతీ కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు గత ప్రభుత్వంలో జనసేన పార్టీ తరఫున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన వెంకటేష్ నిన్నటి రోజున అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గోరంట జనసేన నాయకులు బుధవారం కమ్మలవాండ్లపల్లి గ్రామంలో వెంకటేష్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు 33 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది అలాగే ఆ కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది ఈ ఆర్థిక సహాయానికి గోరంట్ల మండల జనసేన నాయకులతో పాటు పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కుమార్ కూడా తన వంతు సహాయం అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి సురేష్ ఉమ్మడి అనంతరం జిల్లా సంయుక్త కార్యదర్శి సి వెంకటేష్ జిల్లా పోగ్రామ్ కమిటీ సభ్యుడు పి వెంకటేష్ గోరంట్ల మండల అధ్యక్షుడు సంతోష్ కుమార్ వానవోలు సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్ నియోజకవర్గ నాయకుడు అనిల్ కుమార్ మండల నాయకులు గాజుల రమేష్ శివ దేవుల చెరువు రమేష్ రాజు నరేష్ సురేష్ సింగిరెడ్డిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు



అమడుగురు ఆసుపత్రిలో....గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం.

మాతృశ్రీ అనాధ ఆశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.

ఆమడగూరు సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.
శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో అమడగూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల 9 వ తేదీన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆ కార్యక్రమంలో వైట్ రైస్ ,పప్పు, రసం, మజ్జిగ,కోడిగుడ్డు, అప్పాలాలు, ఊరగాయ, బ్రెడ్ మరియు అరటిపండు గర్భిణీ స్త్రీలకు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .సిరి ,ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి ,లక్ష్మీదేవి గ, మురళి , అదేవిధంగా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రతి నెల 9 తేదీన జరుగుతుందని ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



జాతీయ సదస్సులో... యాడికి ఎమ్మార్పీఎస్ నేతలు.

యాడికి సెప్టెంబర్ 09 సీమ వార్త సాయంకాలం
తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లో రద్దయిన ఎమ్మార్పీఎస్ ఉ ఎమ్ ఎస్ పి మండలం నియోజకవర్గ జిల్లా కమిటీల రద్దయిన మాజీ మరియు సీనియర్ నాయకులతో
ఉమ్మడివరంగల్ జిల్లా నందు జరుగుతున్న జాతీయ సదస్సు నందు ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు మరియు అనంతపురం జిల్లా ఇన్చార్జ్ చిన్న సుబ్బారావు మాదిగ తో తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోవిందు మాదిగ తో అనంతపురం జిల్లా ఎం ఆర్ పి ఎస్ మాజీ అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ తో జాతీయ సదస్సులో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులతో. తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలం ఇంచార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ తాడిపత్రి నియోజకవర్గం సీనియర్ నాయకులు పి రాజారత్నం మాదిగ యాడికి మండలం సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ గాంధీ మాదిగ,సూర్యుడు మాదిగ, సి శంకర్ మాదిగ జి రామాంజనేయులు మాదిగచిన్న రాముడు మాదిగ కలవడం జరిగినది







అగాపే ఆశ్రమంలో అన్నదానం

నిరాశ్రయులకు అండగా నిలుస్తున్న అగాపే ట్రస్ట్



యాడికి సెప్టెంబర్ 09 సీమ వార్త సాయంకాలం
యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఆర్టీసీ కండక్టర్ సాత్రి దేవరత్నం భార్య కుమారుడు కూతురు వీరి కుటుంబము ఆశ్రమంలో ఉంటున్న వారందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు ఏ సందర్భము లేకపోయినా అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పదని భావించి వృద్ధులకు నిరాశ్రయులకు పెట్టడం ఆశీర్వదకరమని అగాపే ఆశ్రమానికి వచ్చి అందులో ఆశ్రయం పొందుకుంటున్న వారందరికీ భోజనం ఏర్పాటు చేయించి కుటుంబముతో కలిసి భోజనాలు వడ్డించారు ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఓబీసీ మోర్చా మీటింగులో... సత్యన్నతోచలం.



గోరంట్ల సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.
ధర్మవరంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రి వై సత్య కుమార్ యాదవ్ తో రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రొంగళి శ్రీనివాస్ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి ఎమ్ శేఖర్ స్వామి తో పాటు పలువురు పాల్గొన్నారు.

తాడేపల్లి స్థానిక సంస్థల మీటింగ్లో... ఆకుల ఉమేష్.



హిందూపురం సెప్టెంబర్ 9 సీమ వార్త సాయంత్రం.
జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల అవగాహన కార్యక్రమం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని అన్నపూర్ణ కన్వెన్షన్‌లో మొదలైంది.ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన స్థానిక సంస్థల ఎన్నికల కో ఆర్డినేటర్లు, కోఆర్డినేషన్ టీమ్ సభ్యులు, సపోర్ట్ టీమ్ సభ్యులు హాజరయ్యారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధి విధానాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ శ్రేణుల సమన్వయం, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణపై కూడా చర్చ జరగనుంది.స్థానిక సంస్థల ఎన్నికలకి పార్టీ శ్రేణులను క్షేత్రస్థాయిలో మరింత సన్నద్ధం చేయడంపై చర్చించనున్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881